ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచాలి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 23 : జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అధికారులు, పారిశ్రామికవేత్తలు, రైస్ మిల్లులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఎస్పీఎం ప్రతినిధులతో జిల్లా స్థాయి ఎగుమతుల సామర్థ్యం పెంపుదల అంశంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ కాగితపు మిల్లు నుంచి సుమారు 1200 టన్నులు ఉత్పత్తి చేసి దుబాయ్, ఒమన్‌లాంటి దేశాలకు సుమారు రూ. 7 కోట్ల విలువైన కాగితాన్ని ఎగుమతి చేయడం జరిగిందని, ఈ ప్రాంతంలో లభించే నాణ్యమైన పత్తిని అధికంగా బంగ్లాదేశ్ దేశానికి ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. బంగ్లాదేశ్, ఉగాండా, మలేషియా, సింగపూర్‌లాంటి దేశాల్లో మన ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని, తద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. అశోక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా మత్స్యశాఖ ఏడీ సాంబశివరావు, ఉద్యానవన శాఖ అధికారి నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

'చెన్నూర్ వివేక్‌కు టూరిజం స్పాట్'

ఎంపీడీవో సతీశ్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

భీమారం, డిసెంబర్ 23 : చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌కు నియోజకవర్గం ఓ టూరిజం స్పాట్ అయిందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ విమర్శించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, అధికారులు స్థానికంగా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, రాజ్‌కుమార్ మాట్లాడారు. ఏ ఒక్క అధికారీ ప్రజా ఫిర్యాదుల విభాగానికి హాజరుకావడంలేదన్నారు. అధికారులెక్కడ అని అడిగితే ఎంపీడీవో, తహసీల్దార్ కలెక్టర్‌తో మీటింగ్‌లో ఉన్నారని కిందిస్థాయి సిబ్బంది తెలుపుతున్నారని పేర్కొన్నారు. అధికారులు రాక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఫిర్యాదు చేసినా సమస్యలకు పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు. అధికారులతో మాట్లాడాల్సిన వివేక్, ఇంతవరకు రివ్యూ మీటింగ్ కూడా ఏర్పాటు చేయలేదని, ఇది ప్రజా పాలన కాదని, రాక్షస పాలన అని ఆరోపించారు. భీమారంలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని, 108కు షెడ్ నిర్మించాలని ఎంపీవో సతీశ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. రాపెల్లి రాజన్న యాదవ్, చింతం తిరుపతి, బోయిని శ్రీనివాస్, బబ్లూ, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెయినీ ఎఫ్‌బీవోలకు అవగాహన

బెజ్జూర్, డిసెంబర్23 : బెజ్జూర్ అటవీ ప్రాంతంలో కొత్తగా శిక్షణ తీసుకుంటున్న ఎఫ్‌బీవోలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకడామీ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి నుంచి వచ్చిన 58 మంది ట్రైనీ ఎఫ్‌బీవోలకు సోమవారం రెండో రోజూ వన్యప్రాణులు, అటవీ సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. తడోబా, తిప్పేశ్వర్, జన్నారం టైగర్ జోన్‌లలో సంచరించే పులులకు బెజ్జూర్ అటవీ ప్రాంతం కారిడార్ గా మారిందని తెలిపారు. గడ్డి ప్లాంట్లు, సోలార్ ట్యాంకులు, వాచ్ టవర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన వెంట డీఆర్వో శ్రావణ్, ఎఫ్‌బీవోలు, యనిమల్ ట్రాకర్స్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

BY THIS DEED I, THE UNDER SIGNED **LAMBADI GANGYA S/O. RATHOD RAVOJI,** R/O. H.NO. 2-145/5 GOPALPET THANDA VILLAGE & MANDAL: SARANGAPUR DIST. NIRMAL, T.S. PIN 504110 HAVE CHANGED MY NAME TO **RATHOD GANGARAM** FOR ALL FUTURE PURPOSE.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

శ్రీరాంపూర్ : ప్రగతి స్టేడియంలో స్టాళ్లను ప్రారంభిస్తున్న జీఎం సూర్యనారాయణ

తాండూర్: అబ్బాపూర్ ఓసీపీ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మేనేజర్ పసుల మహేశ్‌కుమార్

జైపూర్ : ఎన్టీపీపీలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఈడీ రాజశేఖర్

అట్టహాసంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

మందమర్రి, డిసెంబర్ 23 : కోల్‌బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి 136వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదట ఏరియా జీఎం కార్యాలయంలో యూనియన్ నాయకులు, అధికారులతో కలసి జీఎం జీ దేవేందర్ కేక్‌కట్ చేశారు. అనంతరం జీఎం కార్యాలయంతో పాటు, సింగరేణి పాఠశాల ఆవరణలో పతాకాలు ఎగురవేశారు. పాఠశాల ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఏరియా అధికారులు, ఏరియా సేవా అధ్యక్షురాలు స్వరూపరాణి, గుర్తింపు సంఘం నాయకులతో కలసి ప్రారంభించారు. జీఎం దంపతులతో పాటు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సిబ్బంది, ప్రజలు స్టాళ్లను తిలకించారు. పర్యావరణం, వైద్య ఆరోగ్య శాఖ, ఎస్ అండ్ పీసీ, రెస్క్యూ సిబ్బంది అందిస్తున్న సేవలు, సోలార్ పవర్ ప్లాంట్ నమూనాలను ప్రదర్శించగా, వీక్షించారు. మనోవికాస్ పాఠశాల విద్యార్థులు, సేవా సిబ్బంది తయారు చేసిన వివిధ పరికరాలను వారు పరిశీలించారు. పర్యావరణ శాఖ సిబ్బంది వివిధ ఔషధ మొక్కలను ప్రదర్శించారు. పలు తినుబండారాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచ్‌ల కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేశ్, అక్బర్ అలీ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రవి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైపీఎం ఆసీఫ్, హెచ్‌వోడీలు, అధికారులు, జీఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జీఎం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



మందమర్రిలో సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపారాణితో కలిసి స్టాళ్లను ప్రారంభిస్తున్న ఏరియా జీఎం దేవేందర్

రెబ్బెన : గోలేటి జీఎం కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన, డిసెంబర్ 22 : బెల్లంపల్లి ఏరియా గోలేటి భీమన్న క్రీడామైదానంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జీఎం కార్యాలయంలో జెండా అవిష్కరించారు. కేక్ కట్ చేసిన అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్‌తో పాటు, వివిధ రకాల స్టాళ్లను ఏరియాలోని ఉన్నతాధికారులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, సేవా సమితి అధ్యక్షురాలు ఉమారాణి, ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, పీవో మచ్చగిరి నరేందర్, పీఈ వీరన్న డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, డీజీఎం(సెక్యురిటీ) ఉమాకాంత్, డీవైసీఎంవో మధుకుమార్, ఫైనాన్స్ మేనేజర్ రవి, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గోలేటి సీహెచ్‌పీ ఇన్‌చార్జి కోటయ్య, సివిల్(ఎస్ఈ) మదీనా బాషా, సీనియర్ పీవో ప్రశాంత్, సీనియర్ సేవా సమితి సభ్యులు సొల్లు లక్ష్మి, కుందారపు శంకరమ్మ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు..

రాత్రి వేడుకలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా గోలేటి బస్టాండ్ నుంచి బతుకమ్మలు, బోనాలతో ర్యాలీ తీసి, భీమన్న మైదానం చేరుకున్నారు. అనంతరం ఉత్తమ అధికారులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో..

శ్రీరాంపూర్, డిసెంబర్ 23 : శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఆఫీస్‌లో, ప్రగతి స్టేడియంలో జీఎం ఎల్‌వీ సూర్యనారయణ, సేవా సమితి అధ్యక్షురాలు మాలతి జెండా ఎగురవేశారు. ప్రగతి స్టేడియంలో సింగరేణి లోగోను ఆవిష్కరించి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, సేవా అధ్యక్షురాలు మాలతి, డీవైజీఎం అరవింద రావు, ఎస్‌వోటూజీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్ స్టాళ్లను ప్రారంభించారు. వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పీఓ ఏవీ రెడ్డి, ఏజెంట్లు శ్రీధర్, డీవైజీఎంలు చిరంజీవులు, డీవైసీఎంఓ రమేశ్‌బాబు, కార్యదర్శి కొట్టె జ్యోతి, లైజన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఓసీపీలో ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్కే 6గనిపై మేనేజర్ తిరుపతి, ఆర్కే-7పై మేనేజర్ తిరుపతి, ఆర్కే న్యూటెక్ గనిపై మేనేజర్ స్వామిరాజు, ఎస్సార్పీ-3 గనిలో మేనేజర్ వెంకటేశ్వర్లు సింగరేణి జెండావిష్కరించారు. అలాగే శ్రీరాంపూర్ కాలనీలోని కార్మికుడి విగ్రహానికి సింగరేణి కార్మికుల బిడ్డల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్, జిల్లా కార్యదర్శి బింగి సదానందం పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వేడుకలు జరుపుకున్నారు. ఈక్షిత్, జీవన్, మహేశ్, బన్నీ పాల్గొన్నారు.

అలరించిన వేడుకలు..

ప్రగతి స్టేడియంలో రాత్రి జీఎం సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేశారు. అనంతరం ఉత్తమ అధికారులు, కార్మికులు, సేవా సమితి సభ్యులను సేవా సమితి అధ్యక్షురాలు మాలతి, ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా సన్మానించారు. సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక, కళాకారుల ప్రదర్శనలు, వివిధ సాళ్లు ఆకట్టుకున్నాయి. రాజమండ్రికి చెందిన డూప్స్ కళాకారుల ప్రదర్శలు అలరించాయి.

అబ్బాపూర్ ఓసీపీపై..

తాండూర్, డిసెంబర్ 23 : బెల్లంపల్లి ఏరియాలోని ఓసీపీ గనులు, ఏరియా కేంద్రాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు హాజరై, వేడుకల్లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. తాండూర్ మండలం అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మేనేజర్ పసుల మహేశ్‌కుమార్ సంస్థ జెండాను ఆవిష్కరించి, వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీపీలో..

జైపూర్, డిసెంబర్ 23 : జైపూర్ సింగరేణి విద్యుత్‌కేంద్రంలో ఈడీ రాజశేఖర్ జెండాను ఆవిష్కరించి, కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన మల్లెల సత్యనారాయణ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీవైష్ణవిని సన్మానించి, బహుమతులు అందించారు. జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్‌ఎం జైన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'తవక్కల్'లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రామకృష్ణాపూర్, డిసెంబర్ 23 : రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు, గణిత దినోత్సవం సోమవారం నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొని, కేక్ కట్ చేశారు. అనంతరం గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియచేశారు. విద్యార్థులు 100కు పైగా గణిత నమూనాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, డిసెంబర్ 23 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ విద్యాలయంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పాల్గొని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : కేక్ కట్ చేస్తున్న విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్

అస్తికలు లభ్యం

తిర్యాణి, డిసెంబర్ 23 : మండలంలోని సుంగాపూర్ పంచాయతీ పరిధిలోని దానాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం రాజు అస్తికలు సోమవారం లభ్యమైనట్లు సీఐ బుద్ధె స్వామి, ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గత నవంబర్‌లో ఆత్రం రాజు, తన అత్త మారుబాయిపై హత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో భయానికి గురై, సమీప అడవిలోకి పారిపోయాడు. అప్పటి నుంచి కనిపించలేదు. ఈ క్రమంలో ఈ నెల 22న అదే గ్రామానికి చెందిన గొర్రెల పాపరి టేకం రాజు శివారులో వ్యక్తి ఎముకలు, స్వెట్టర్, పుర్రె గమనించి, ఆత్రం రాజు తల్లి గంగుబాయికి సమాచారం అందించాడు. దీంతో ఆమె అక్కడికి వెళ్లి చూడగా, రాజుకు సంబంధించిన దుస్తులుగా నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం అందించింది. రాజు మరణంపై ఎలాంటి అనుమానం లేదని, పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఫోరెన్సిక్ టెస్టులు చేయించినట్లు, రాజు తల్లి గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని ఒకరి మృతి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 23 : సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి అంబేద్కర్ కాలనీకి చెందిన కోయల శ్రీనివాస్(43) ఇంట్లో సోమవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీనివాస్‌కు అప్పుడప్పుడూ ఫిట్స్ వస్తుండడంతో ఏ పనీచేయడంలేదు. దీంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం ఉరేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుగుణాకర్ కారణాలపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భార్య కోయల రూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ వర్క్‌షాప్‌నకు ఎంపిక

కాసిపేట, డిసెంబర్ 23 : గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్ ఐఐటీలో 30వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు జరిగే సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ వర్క్ షాప్‌నకు కాసిపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ఎంపికయ్యాడు. దేశ నలుమూలల నుంచి 200 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా, అందులో ప్రవీణ్ ఉన్నాడు. అక్కడ నేర్చుకునే అంశాలను తన తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వివరిస్తారని ప్రవీణ్ తెలిపాడు. వర్క్ షాప్‌నకు ఎంపికవడంపై డీఈవో యాదయ్య, తోటి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

ఇష్టపడి చదువాలి

కౌటాల, డిసెంబర్ 23 : ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుతామని సిర్పూర్(టీ) ఎస్ఐ కమాలాకర్ విద్యార్థులకు సూచించారు. అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళా బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసన

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 23 : తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె కొనసాగుతున్నది. సోమవారంతో 14వ రోజుకు చేరుకున్నది. కెరమెరి, సిర్పూర్(యూ) మండల విద్యాధికారులు ఆడే ప్రకాశ్, సుధాకర్, సీపీఎస్ సంఘం అధ్యక్షుడు అజయ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలుకావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతున్నదన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షురాలు నాగసుధ, జిల్లా కోశాధికారి నగేశ్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, సీఆర్పీ అధ్యక్షుడు పవన్, ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాజ్‌కుమార్, సీసీవో ఉపాధ్యక్షుడు మహేశ్, ప్రకాశ్, కేజీబీవీ ప్రత్యేకాధికారులు నలంద, మీనా, రమాదేవి, సీఆర్టీలు అన్నపూర్ణ, చైతన్య, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేశ్, ప్రకాశ్, ప్రసన్న, స్వప్న, విజయబాబు, తిరుపతి, సుభాష్, సతీశ్, తిరుపతి, శివరాం, మెస్సెంజర్ అధ్యక్షుడు సంతోష్, బోజన్న తదితరులు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులపై వివక్ష'

మందమర్రి, డిసెంబర్ 23 : సింగరేణి సంస్థలోని వివిధ విభాగాలోల పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం వివక్షత చూపుతున్నదని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మందమర్రి ఏరియాలోని కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, సోమవారం విధులు నిర్వహించారు. నాయకులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, డిసెంబర్ 23 : శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీలపై సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి రాజేశ్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో ఆందోళన చేశారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా తమ సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకే ఆందోళనలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, డిసెంబర్ 23 : జిల్లాలోని మోడల్ స్కూళ్లలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం డీఈవో యాదయ్యకు వినతి పత్రం అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందం మాట్లాడుతూ.. మోడల్ స్కూళ్లలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దివ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు

జైనూర్, డిసెంబర్ 23 : జైనూర్ మండలం మార్లావాయి గ్రామంలోని గ్రంథాలయ ఆధునీకరణకు చర్యలు తీసుకోనున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గ్రంథలయ నవీకణ కోసం చేపట్ట వలసిన పనులను సోమవారం పరిశీలించారు. అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ అందుబాటులో ఉంచి, సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డివిజన్ అధికారి, ఎంపీడీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

తాండూర్, డిసెంబర్ 23 : మండలంలోని మాదారం-2 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారికి అంగన్‌వాడీ టీచర్లు ఎనగంటి సువర్ణ, తిరుమలేశ్వరి, చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రాసన చేశారు. అనంతరం పిల్లల బరువు, ఎత్తు పరిశీలంచారు. అనంతరం బాలామృతం పంపిణీ చేశారు. అలాగే మాదారం-3 అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ కుప్పపెల్లి మీనా ఓం వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, చిన్నారులతో డ్రాయింగ్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

కాసిపేట, డిసెంబర్ 23 : గణిత శాస్త్రవేత్త రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత మేళా ఏర్పాటు చేయగా సుమారు 50 గణిత నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో ముక్తవరపు వెంకటేశ్వర స్వామి హాజరయ్యారు. గణిత నమూనాల కోసం విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని గణిత ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సంతోష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మామిడిపల్లి సాంబమూర్తి, ఉపాధ్యాయులు రమణారెడ్డి, సుధారాణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్, డిసెంబర్ 23 : మంచిర్యాలలోని లక్ష్మీనగర్ శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ గణిత ప్రదర్శనలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు ఆయూబ్ గణిత ప్రాముఖ్యతను వివరించారు. అరవింద్‌రెడ్డి, నాగరాజు, ప్రియాంక, అనగమాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

భీమారం, డిసెంబర్ 23 : ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నిర్మాణ పనుల్లో గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. గుడువులోగా పనులు పూర్తిచేయాలన్నారు. ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ అనిల